# నేడే మంచిర్యాల జిల్లాలోని ఏడు మండలాల్లో రెండవ విడత పోలింగ్

- పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు
- పురుష ఓటర్లు 68 వేల 179
- మహిళా ఓటర్లు 69 వేల 195
- పోటీలో 111 సర్పంచ్ కు 336
- 873 వార్డులకు 2059



3లో

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 14-12-2025 | పేజీలు: 16

## మంత్రి ఇలాకాలో ఆగని అక్రమ

# ఇసుక దందా..

### అక్రమాలను కొమ్ముకాస్తున్న అధికారులు.?

### తప్పుడు నివేదికలతో ఉన్నతాధికారులకే బురిడీ.?

**చెన్నూరు డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):** మంత్రి ఇలాకాలో అక్రమ ఇసుక దందాను అడ్డుకోవడంలో విఫలం అవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలే ప్రజాజ్యోతి దినపత్రికలో "మంత్రివర్యా ఇదుగో అక్రమ ఇసుక దందా" అనే కథనం వెలువడగా కొల్లూరు ఇసుక క్వారీ వ్యవహారాలపై ఉన్నతాధికారులు

మిగతా 6లో









## రెండో విడతకు

# రెడీ

- పంచాయితీ ఎన్నికలకు పోలీ సు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి
- 962 సిబ్బందితో రెండవ విడత ఎన్నికలకు పోలీసు బందోబస్తు రెండవ విడతలో 8 మండలా ల లో గ్రామపంచాయతీ ఎన్నికలు
- పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమ లు
- 42 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ ల లో స్పెషల్ పార్టీ బలగాలు, 11 షాడో పోలింగ్ స్టేషన్‌లో కమ్యూ నికేషన్ వ్యవస్థ
- ఇప్పటివరకు జిల్లాలో 599 వ్య క్తులు బైండోవర్ 20 ఆయుధాల సేఫ్ డిపాజిట్
- ఆరు పోలీస్ స్టేషన్ లకు 6 గురు పర్యవేక్షణ అధికారులుదబందోబస్తులో పాల్గొననున్న ఫారెస్ట్, టిజిఎస్పి, ఎసిటిపిసి సిబ్బంది
- 22 మంది ఎస్ఐ స్థాయి అధి కారులతో ప్రత్యేకంగా సమ స్యాత్మక ప్రాంతాలలో స్టాటిక్ ఫోర్స్ ఏర్పాటు
- పోలింగ్ స్టేషన్స్, స్ట్రైకింగ్ ఫో ర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్,క్లస్ట ర్స్, రూట్ మొబైల్స్ లతో బం దోబస్తు ఏర్పాటు
- జైనథ్, తాంసి, ఆదిలాబాద్ రూరల్ పోలీస్ సిబ్బందికి సూ చ నలు : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

9లో

## నాణ్యత పెంపుదల పై

# దృష్టి పెట్టాలి



- సింగరేణి సంస్థ సుస్థిర మనుగడ కోసం..
- తక్షణమే తన బొగ్గు ధరల తగ్గింపు పైన
- కొత్త బ్లాకులు సాధించడానికి చొరవ చూపాలి
- కార్మిక సంక్షేమంలో ఎలాంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలి
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

4లో

# మద్దికల్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి బలమైన మద్దతు ఇంటింటా ప్రచారం



**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 13 ప్రజా జ్యోతి :** భీమారం మండలం మద్దికల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఎంపీ వంశీకృష్ణ ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పోతేం సమ్మయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు సంఘీ సంతోష్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ప్రచారం కొనసాగింది. ఈ ప్రచారంలో భాగంగా గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీల్లో ఇంటింటా తిరుగుతూ స్థానిక ప్రజలను కలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామ పంచాయతీలకు ఇచ్చిన ప్రాధాన్యత, పేదలు%-%బడుగు వర్గాల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలను ఆయన వివరించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలను గుర్తుచేశారు. పోతేం సమ్మయ్య కుటుంబం గతంలో గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిందని, బీద ప్రజల కడుపు నింపేందుకు అన్నదాన కార్యక్రమాలతో పాటు తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపించారని సంఘీ సంతోష్ పేర్కొన్నారు. భవిష్యత్తులో సర్పంచ్‌గా బాధ్యతలు చేపడితే గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించుకున్నారని ఆయన తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజల నుంచి ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, ఎన్నికల అనంతరం వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ప్రచారకులు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి పోతేం సమ్మయ్య బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఘన విజయం అందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేస్తూ అభ్యర్థికి మద్దతు తెలిపారు. మద్దికల్ గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడమే సరైన నిర్ణయమని ప్రచారంలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

**బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**



**మంచిర్యాల/చెన్నూర్ ,13,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్య కేంద్ర కేసులో మధుకర్ మరణ వాగ్మూలం లో ఉన్న ముగ్గురు ముద్దాయిలను శాసనసభ్యులు వినోద్ అండదండలతో పోలీసులు కాపాడుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ, గత నెల 28వ తేదీ ముద్దాయిలు రుద్రబట్ల సంతోష్ గాలి మధు చింతకింది కమలలు హైకోర్టులో తెచ్చుకున్న స్టే ను కోర్టు వెకేట్ చేసిందని, ఈ విషయం ప్రత్యక్షంగా డిసిపి దృష్టికి తీసుకెళ్తే ఆర్డర్ కాపీ ఇవ్వాలని కోరారని, అనంతరం రెండవ తేదీ ఆర్డర్ కాపీ కూడా ఏసిపికి డిసిపికి, సిఐకి పంపించడం జరిగిందన్నారు . కానీ రెండవ తేదీ నుంచి 12 వరకు పది రోజులు వారిని అరెస్టు చేయలేకపోవడం లో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు... ఇకమీదట ఏట మధుకర్ ఆత్మహత్య కేసులో ప్రెస్మీట్ ఉండమని ఇక కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. ఈ నెల 17 వరకు స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్న దృష్ట్యా 18 న రామగుండం కమిషనరేట్ కార్యాలయం ముట్టడి చేపడతామని హెచ్చరించారు అనంతరం డిఎసిపి కార్యాలయం సైతం వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.. నీల్వాయి వేమనపల్లి మండలంలో ముద్దాయిలు ఏదేచ్ఛగా తిరుగుతుంటే ఏసిపి మాత్రం ఎన్నికల తర్వాత అరెస్టు చేస్తామని లేకపోతే దొరికితే అరెస్ట్ చేస్తామని వ్యంగంగా మాట్లాడుతున్నారని ఇది ఎంతవరకు సమంజసమని , ఒక ఏసీపీ స్థాయి అధికారి ఈ రకంగా స్పందించడం సరైనదేనా అని ఆయన ప్రశ్నించారు. ఏట మధుకర్ ఆత్మహత్య కేసులో నిందితులను అరెస్టు చేయకుండా వారికి సహకరిస్తున్న పోలీస్ అధికారులపై తక్షణం మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తామని ఈ మేరకు వారిపై ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి నిందితులను రక్షించే నాయకులు ఉన్నంతకాలం సామాన్యులకు న్యాయం జరగదని ఆయన వాపోయారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భత్తుల సమ్మయ్య పట్టణ మండల అధ్యక్షులు తుమ్మ పాల్ బుర్ర రాజశేఖర్ సీనియర్ నాయకులు రాపర్తి వెంకటేశ్వర్ గారు ,బి జే పై ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏతం శివకృష్ణ పట్టణ నాయకులు మద్ద మధుకర్ ఆడప శ్రీనివాస్ కాయిత రాజేష్, మౌనిక రౌతు శంకర్, ప్రసాద్,చరణ్ గుజర్,శ్రీవర్ధన్,వెంకట్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవారికి అవకాశం కల్పించండి

**సర్పంచ్ అభ్యర్థి జంగం రమేష్**

**బాసర డిసెంబర్ 13 ప్రజా జ్యోతి :** గతం నుంచి బాసర సర్పంచులుగా కొనసాగిన వారికి ఏ కాకుండా కొత్తవారికి అవకాశం కల్పించాలని సర్పంచ్ అభ్యర్థి జంగం రమేష్ కోరారు బాసర్లో గతంలో నుండి అనేక సమస్యలు ఉన్నాగాని ఇప్పటి వరకు పరిష్కారం కాకుండా ఉన్నాయి గతంలో నుండి పదవులు అనుభవించడం తప్ప పరిష్కారానికి ఏయొక్క నాయకుడు చూడలేదని ఇకనైనా గ్రామంలోని ప్రజలు కొత్తవారిని ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు శనివారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారుతనను అధిక మెజారిటీతో గెలిపించితే బాసరలో నెలకొన్న అనేక సమస్యలతో పాటు ట్రిబుల్ ఐటీ బాసర యువకులకు ఉద్యోగాలు అందే విధంగా అలాగే ఆలయంలో కూడా బాసర యువకులకు ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు చేపడతానని ఆయన అన్నారు అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మరియు సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానని ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని ఆయన అన్నారు వీరి వెంట పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు



# ఎన్నికలకు సర్వం సిద్ధం...

**తాండూర్, డిసెంబర్ 13: ప్రజాజ్యోతి:** గ్రామ పంచాయతీ రెండవ విడుత 14వ తేదీన జరిగే ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి, తాండూర్ ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ జ్యోత్స్న తెలిపారు. మండలంలోని 15 జీపీలలో 144 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మూడు డివిజన్లు, 6 రూట్లు, 15 మంది రిటర్నింగ్ అధికారులు, 166 మంది అధికారులు, 245 మంది ఓపివోలు, అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, స్టేజ్-2 ఆర్వోలు మొత్తం 426 మంది విధులు నిర్వ హించనున్నారు. అందుకు 144 పోలింగ్ బాక్సను అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఎన్నికల్లో భాగంగా పోలీస్ శాఖ తరపున ఎన్నికల పర్యవేక్షణకు గాను పటిష్టమైన బందోబస్తులో భాగంగా ఏసిపి, ఇద్దరు సిఐలు, పదిమంది ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, ఎస్ జి సి సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు, ఏఆర్ సాయుధలం మొత్తం 100 మంది సిబ్బందితో ఆరు రూట్లు, ఒక స్ట్రైకింగ్ ఫోర్స్ టీం, రెండు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్లు పనిచేస్తాయి అని పోలీసు అధికారులు తెలిపారు. ఏర్పాట్లను పరిశీలించిన జేసీ చంద్రయ్య.. తాండూర్ ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న ఏర్పాట్లను మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య పరిశీలిం చారు. అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తిచేసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ రోజు విధులు నిర్వ హించే అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప, గణపతి, కుమారస్వాముల పూజలు, యజ్ఞాలు , మహా అన్నదానం

**అధిక సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు**

**మంచిర్యాల ,13,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా నస్పూర్ కాలనీలోని అయ్యప్ప సేవా సన్నిదానం వద్ద అయ్యప్ప స్వాములు శనివారం సామూహికంగా హోమ యజ్ఞాలను నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి గౌరవ అధ్యక్షుడు గట్టు ప్రమోద్ శర్మ, పేరం రమేష్, అధ్యక్షుడు గోలి వజ్రవేలు, ప్రధాన కార్యదర్శి మారిశెట్టి కుమారస్వామిల ఆధ్వర్యంలో కేరళ శబరిమల ఆలయ మాజీ తాంత్రి సుధీర్ నంబూద్రిచే 18 హోమ కుండములచే లక్ష్మీ గణపతి, కుమారస్వామి, అయ్యప్ప స్వాముల హోమ యజ్ఞాలను నిర్వహించారు. వేద పండితులు ముత్యాల మహేష్ శర్మ, లక్ష్మీనారాయణశర్మ, ఆనంద్ శర్మ, వంశీకృష్ణ, సాత్విక శర్మ, నరేశ్ శర్మ, రామ్మూర్తి శర్మ, ఫణికుమార్ శర్మలు అయ్యప్ప సేవా సన్నిదానంలో ఉదయం శివలగం, అయ్యప్ప స్వామిలకు అభిషేకాలు నిర్వహించారు. హోమ యజ్ఞాల్లో అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. అనంతరం పూసాల శ్రీధర్, పిల్లి రవిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి ఉపాధ్యక్షులు మద్ది మొగిలి, రమణ, బలరాం, కోశాధికారి రాజేందర్, శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్నాయక్, కార్యదర్శులు సాంబశివరావు, ప్రణయ్ పాల్గొన్నారు.



# కార్పొరేషన్ ఎలక్షన్ జరిగేదిన్నడు? అభివృద్ధి దిశగా అడుగుపడేనా?

**మంచిర్యాలరూరల్ డిసెంబర్13(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్ గా రూపం దాల్చి ఏడాది సమయం గడిచిన పాలకవర్గం లేక అభివృద్ధికి కార్పొరేషన్ ఆమడ దూరంలో ఆగిపోతుంది. మంచిర్యాల, నస్పూర్, వేంపల్లి, ముల్కల,గుడి పేట,చందనపూర్ ఇతర గ్రామాలను కలుపుకొని కార్పొరేషన్ గా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మంచిర్యాల మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ పాలనలోకి వచ్చి నెలలు గడుస్తున్నా, ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలు మాత్రం ఇప్పటికీ 'హామీల' స్థాయిలోనే ఉన్నాయి. కార్పొరేషన్ హోదా వచ్చిందంటే అభివృద్ధి స్వయంచాలకంగా జరుగుతుందన్న భావనను అధికారులు తమ అలసత్వంతో తిప్పికొడుతున్నారు.




**పరిశుభ్రత పేరుతో నిర్లక్ష్యం**

నగరంతో పాటుగా విలీనం చేసిన గ్రామాలలో సైతం పరిశుభ్రత విషయంలో కార్పొరేషన్ విఫలమైందనడానికి వార్డు వారీగా కనిపిస్తున్న చెత్త కుప్పలే సాక్ష్యం అని ప్రజలు ఆగ్రహిస్తున్నారు. రోజువారీ చెత్త సేకరణ అస్తవ్యస్తం, డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయకపోవడం వల్ల వర్షం పడితే చాలు లోతట్టు ప్రాంతాలు మురుగు నీటితో నిండిపోతున్నాయి. ఫైళ్లలో మాత్రం 'స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి' అని నివేదికలు అధికారులు చూపిస్తూన్నట్లు సమాచారం.

**రోడ్లుధ-మరమ్మతుల్లేని అభివృద్ధి**

మంచిర్యాల పుర వీధులతో పాటుగా విలీన గ్రామాలలో పరిధిలోని అనేక కాలనీల్లో రోడ్లు గోతులతో నిండిపోయాయి. ఒక చోట రోడ్డుకు ప్యాచ్ వర్క్ చేస్తే మరో చోట మళ్లీ తవ్వకాలు. సమన్వయం లేని పనుల వల్ల ప్రజా ధనం వృథా అవుతోంది. బాధ్యత ఎవరిది అన్న ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు అన్నట్టుగా అధికారులు ప్రవర్తిస్తున్నారు.

**తాగునీరు,విధిదీపాలు తూతుమంత్రంగా**

గడిచిన వేసవిలో తాగునీటి సమస్యలు తారాస్థాయికి చేరిన శాశ్వత పరిష్కారాలపై అధికారులు దృష్టి పెట్ట లేదని.అలాగే వీధిదీపాల నిర్వహణలో నిర్లక్ష్యం వల్ల రాత్రి వేళల్లో రహదారులు కాలనీలు చీకట్లో మునిగిపోతున్నాయి. ప్రమాదాలు పెరుగుతున్నా స్పందన లేదు.

**ఫిర్యాదులపై ఫైల్ మౌనం**

ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు కార్యాలయాల్లో ఫైళ్లుగా మారి అక్కడికక్కడే ఆగిపోతున్నాయి. ఆన్‌లైన్ ఫిర్యాదు వ్యవస్థ ఉన్నా, ఫాలోఅప్ లేకపోవడం వల్ల అది కేవలం గణాంకాలకే పరిమితం అవుతోంది. ప్రజల సమస్యలకు కాలపరిమితిలో పరిష్కారం ఇవ్వాలనే బాధ్యతను అధికారులు విస్మరిస్తున్నారు అని నిపుణులు పేర్కొన్నారు.

**పర్యవేక్షణ లేని పాలన**

పురపాలక సంఘంలోని పాలకవర్గం గడువు ముగియడంతో కార్పొరేషన్ గా రూపుదిద్దుకుంటున్న సమయంలో ఇంచార్జ్ అధికారిగా కలెక్టర్ పాలన సాగిస్తున్న తనిఖీలు అంతంత మాత్రంగా ఉండడంతో వల్ల కార్పొరేషన్ యంత్రాంగం జవాబుదారీతనం కోల్పోయింది. ఫలితంగా నిర్లక్ష్యమే పాలనగా మారింది.మంచిర్యాల కార్పొరేషన్‌కు కావాల్సింది కొత్త హామీలు కాదు, బాధ్యతాయుతమైన పాలన. అధికారులు ఫైళ్లకే పరిమితం కాకుండా ప్రజల మధ్యకు రావాలి.లేదంటే కార్పొరేషన్ హోదా పేరు మాత్రమే మిగిలి, ప్రజల కష్టాలు రోజురోజుకూ పెరుగుతూనే ఉంటాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దఫాలుగా నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# నేడే మంచిర్యాల జిల్లాలోని ఏడు మండలాల్లో రెండవ విడత పోలింగ్

**మంచిర్యాల ,13,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** నేడు మంచిర్యాల జిల్లాలో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు రెండవ విడత ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు సజావుగా జరగడానికి జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్ అన్ని రకాల ఏర్పాట్లను చేసి పర్యవేక్షిస్తున్నారు. ఇక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా , శాంతి ,భద్రతలకు విఘాతం కలుగకుండా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల ,పెద్దపల్లి జోన్ లలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు .జిల్లాలోని మొత్తం 7 మండలాల్లో అనగా బెల్లంపల్లి ,భీమిని, కన్నెపల్లి, కాసి పేట,నెన్నెల , తాండూర్, వేమనపల్లి మండలాల్లో 1,37,382 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వివరాల ప్రకారం బెల్లంపల్లి మండలంలో 11,625 మంది పురుషులు, 11,838 మంది మహిళలు, ఇతరులు ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అదేవిధంగా భీమిని మండలంలో పురుషులు 5,841 మహిళలు 5,687, ఇతరులు ఒకరు, కన్నెపల్లి మండలంలో పురుషులు 7,262 , మహిళలు 7,518 మంది, ఇతరులు ఒక్కరు, కాసిపేట మండలంలో పురుషులు 12,577, మహిళలు 12,819, ఇతరులు 3 తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అదేవిధంగా నెన్నెల మండలంలో పురుషులు 9,636, మహిళలు 9,734, ఇతరులు ఒకరు, తాండూరు మండలంలో పురుషులు 13, 741, మహిళలు 14,016, ఇతరులు ఎవరూ లేరు. ఇక వేమనపల్లి మండలంలో పురుషులు 7,497 మంది, మహిళలు 7583 మంది, ఇతరులు ఒక్కరు మాత్రమే ఓటింగ్లో పాల్గొననున్నారు. మొత్తం ఓవరాల్ గా పురుషులు 68,179, మహిళలు 69,195, ఇతరులు 8 మంది మొత్తం ఓటర్లు కలిపి 1 లక్ష 37 వేల 382 మంది ఓటర్లు ఉన్నారు . మొత్తం 7 మండలాల్లో 114 సర్పంచ్ పదవులకు 2 మండలాలు ఏకగ్రీవం కాగా ఒక మండలంలో ఎన్నికలు జరగడం లేదు. మిగిలిన 111 సర్పంచ్ పదవులకు జరగనున్న ఎన్నికల్లో 336 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇక వార్డు మెంబర్ల పరంగా మొత్తం 996 కు గాను , 111 వార్డ్ మెంబర్ల పదవులు ఏకగ్రీవమయ్యాయి. 12 చోట్ల పోటీ చేసే అభ్యర్థులు లేరు. ఇక మిగిలిన 873 వార్డులకు 2059 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో పోటీ పడుతున్నారు.



# నూతన పార్లమెంటు ఆవరణలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్**

**మంచిర్యాల ,13,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** ఢిల్లీ నూతన పార్లమెంటు ఆవరణలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంచిర్యాల పట్టణంలో శనివారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ స్థాపనకు పాటుపడడంతో పాటు మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్న నాటి రోజుల్లో ప్రజలను చైతన్యవంతులను చేసే బాల్య వివాహాలను, సతీసహగమనాన్ని చేసిన సంఘజీవి మహాత్మ జ్యోతిబాపూలే అని ఆయన అన్నారు అలాగే ఆయన సత్యశోధన ఏర్పాటు చేసి ఎంతోమందికి బాసటగా నిలిచారని, తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త గా గుర్తింపు పొందినా ఆయనకు ఆ గొప్పదనాన్ని బిజెపి ప్రభుత్వం ఇవ్వకపోవడం అంటే బీసీల పట్ల వివక్షతా భావిస్తున్నామని అన్నారు. జ్యోతి నూతనంగా ఏర్పాటు చేసిన పార్లమెంట్ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిబాపూలే గవిగ్రహాన్ని ఏర్పాటు చేసి బిజెపి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు చంద్రగిరి చంద్రమౌళి, శాఖపూర్ భీమేష్, గజెల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 2,3,4వార్డు మెంబర్లుగా రమాదేవి, మహేశ్వరి, విజయ్ ఘన విజయం

**వాంకిడి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):** ?ఆసిఫాబాద్ జిల్లా స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీలో వార్డు మెంబర్లుగా ఘన విజయం సాధించారు. 2వవార్డులో రమాదేవి,3వవార్డులో విజయ్,4వవార్డులో మహేశ్వరి ప్రత్యర్థులపై గెలుపొందారు. తమకు అమూల్యమైన ఓటువేసిన వార్డు ఓటరు ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో ఐదేళ్లు వార్డు బాధ్యతలను అప్పగించిన ప్రజలకు నిరంతరం సేవల్లో ఉండాలని ప్రజలు కోరారు. ప్రజలకు ఏ సమస్య కష్టాలు వచ్చిన వార్డు మెంబర్ గా తోడుంటామన్నారు. గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా నిరంతరం కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.



## రెండో విడత ఎన్నికల నేపథ్యంలో మండలాల వ్యాప్తంగా బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు.

**జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాలు...**



**చింతల మానేపల్లి:డిసెంబర్ 13,(ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని కౌటాల, చింతలమనేపల్లి, బెజ్జుర్, సిర్పూర్ టీ, దహెగాం, పెంచికల్పేట్ మండలాలలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, పోలింగ్ కేంద్రాలు మరియు పరిసర ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి జిల్లా ఎస్పీ నితిక పంత్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ టీమ్ ప్రత్యేక తనిఖీలు, చేపట్టినజిల్లా ఎన్నికల ముందు భద్రతా పరిస్థితిని సమగ్రంగా సమీక్షిస్తూ, పోలింగ్ కేంద్రాలు, రూట్ మ్యాపులు, ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, వంతెనలు, బస్ స్టాండ్లు, గ్రామ ప్రవేశ ద్వారాల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అనుమానాస్పద వస్తువులను గుర్తించే విధానం, భద్రతా ప్రోటోకాలు మరియు అత్యవసర స్పందన చర్యలను సమీక్షించారు. జిల్లా ఎస్పీ నితిక పంత్ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, రిజర్వ్ పోలీస్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు, రూట్ మొబైల్ టీమ్స్ నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు, ఎటువంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నామని ఎస్పీ తెలిపారు. రెండు విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 862 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించినట్లు ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడరాదని, జిల్లా పోలీసులు ఎన్నికల భద్రతాపై పూర్తి దృష్టి పెట్టినట్టు తెలిపారు.

## ఉప సర్పంచి ఎన్నికపై రగడ

**నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారని ఆరోపణలు**

**కలెక్టరేట్ ఎదుట సర్పంచ్, వార్డు సభ్యుల ఆందోళన**



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి:** గ్రామ ఉప సర్పంచ్ ఎన్నికలు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారని ఆరోపిస్తూ కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌తో పాటు ఏడుగురు వార్డు సభ్యులు శనివారం ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. ఎన్నికల ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని వారు ఆరోపించారు. గ్రామ ఉప సర్పంచ్ ఎన్నికలో అభ్యర్థులకు సమానంగా ఓట్లు వచ్చినప్పటికీ, చట్టప్రకారం తీసుకోవాల్సిన చర్యలను పక్కనపెట్టి సర్పంచ్ అభిప్రాయాలను సేకరించకుండా ఏకపక్షంగా ఉప సర్పంచ్ పదవిని కేటాయించారని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతులను తుంగలో తొక్కుతూ ఎన్నికలు నిర్వహించారని విమర్శించారు. ఎన్నికల సమయంలో విధుల్లో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులతో దురుసుగా వ్యవహరించారని, ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై అధికారుల వైఖరి అనుచితమని పేర్కొంటూ, సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం ఉప సర్పంచ్ ఎన్నికను మళ్లీ నిర్వహించాలని వారు కోరారు. గ్రామ ప్రజల తీర్పును గౌరవించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. సమస్యపై స్పందించిన అధికారులు ఫిర్యాదును స్వీకరించి, పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# నాణ్యత పెంపుదల పైన దృష్టి పెట్టాలి

**మంచిర్యాల ,13,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** సింగరేణి సంస్థ సుస్థిర మనుగడ కోసం తక్షణమే తన బొగ్గు ధరల తగ్గింపు పైన, నాణ్యత పెంపుదల పైన దృష్టి సారించాలని, కొత్త బ్లాకులు సాధించడానికి చొరవ చూపాలని, కార్మిక సంక్షేమంలో ఎలాంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన శనివారం సింగరేణి సంస్థపై ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. బొగ్గు రంగంలో తాము కొన్ని సంస్కరణలు తీసుకురాబోతున్నామని, ఇకపై ప్రభుత్వ సంస్థలు పూర్తి అంకితభావంతో పనిచేస్తే తప్ప వాటిని ఎవరూ రక్షించలేరని జి. కిషన్ రెడ్డి అన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నూతన కార్మిక చట్టాలను అమలులోకి తీసుకొచ్చామని, వీటిని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. సింగరేణిలో కార్మికుల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, కొత్త బ్లాకులను సాధించడం కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. సింగరేణి సంస్థ ప్రధాన వ్యాపకం బొగ్గు ఉత్పత్తి కాబట్టి బొగ్గు నాణ్యత ప్రమాణాల పెంపుదలకు వాషరీలను ఏర్పాటు చేయాలని, కొత్తగా వచ్చిన డ్రై వాషరీలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. సింగరేణి భవిష్యత్ కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ ఛైర్మన్ ,



ఎండీ ఎన్.బలరామ్ ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థకు సంబంధించిన ఆర్థిక పరిస్థితులు భవిష్యత్తు వ్యూహాల పైన వివరించారు. అంశాల వారీగా పలు సమస్యలపైన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరియు బొగ్గు శాఖ ఉన్నతాధికారులు చర్చించారు. ఈ కార్యక్రమంలో బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, తెలంగాణ ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, బొగ్గు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి ఎస్.కె. కస్సి, బొగ్గు శాఖ వ్యక్తిగత కార్యదర్శి డా. పంకజ్ జైన్, బొగ్గు శాఖ సీనియర్ టెక్నికల్ అడ్వైజర్ బి.వీరా రెడ్డి, డెరెక్టర్ టెక్నికల్ బీరెంద్రకుమార్ఠాకూర్, సిఎంపీడిఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంకర్ నాగచారి తో పాటు సింగరేణి సంస్థ డైరెక్టర్ లు ఎల్.వి సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం.తిరుమల రావు, ఈడి కోల్ మూమెంట్ బి.వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ చంద్ర పరిగెయిన్, జీఎం(కోఆర్డినేషన్) టి.శ్రీనివాస్ , వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# పొగమంచుతో ప్రమాదాల ముప్పు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ నితిక పంత్

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి:** శీతాకాలం తీవ్రంగా కొనసాగుతున్న నేపథ్యంలో తెల్లవారుజామున, రాత్రి వేళల్లో పొగమంచు (ఫాగ్) అధికంగా ఏర్పడుతూ రోడ్డు ప్రమాదాల ముప్పు పెరుగుతోందని జిల్లా ఎస్పీ నితిక పంత్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో వాహనదారులు, ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పట్టణాలు, గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా ఉదయం వాకింగ్ చేసే వారు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. పొగమంచు కారణంగా డ్రైవర్లకు ముందున్న వ్యక్తులు, వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.



**పొగమంచు సమయంలో వాహనదారులకు సూచనలు:**

హెడ్‌లైట్లు, ఫాగ్ లైట్లు తప్పనిసరిగా ఆన్‌లో ఉంచాలి. పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు లో బీమ్ మాత్రమే వినియోగించాలి. వేగ నియంత్రణ పాటించాలి. ఓవర్ స్పీడ్ పూర్తిగా నిషేధం. ముందున్న వాహనానికి సురక్షిత దూరం తప్పనిసరిగా పాటించాలి. రోడ్డుపై ఉన్న వైట్ మార్కింగ్ లైన్స్‌ను దాటి వెళ్లకూడదు. అవసరమైనప్పుడు మాత్రమే డిప్పర్, హారన్ వాడాలి. ఇండికేటర్లు, బ్రేక్ లైట్లు, వైపర్లు సక్రమంగా పనిచేస్తున్నాయో ముందుగానే పరిశీలించాలి.

**ఎదురువారిని బ్లైండ్ చేసే హై బీమ్ వాడరాదు.**

టైర్లు, బ్రేకులు, వాహనం మొత్తం కండిషన్ ముందుగానే చెక్ చేసుకోవాలి. రోడ్డు పక్కన అవసరం లేకుండా వాహనాలను నిలిపివేయరాదు. ఆపాల్సి వస్తే పార్కింగ్ లైట్లు ఆన్ చేయాలి. మద్యం సేవించి వాహనాలు నడపరాదు.

**వాకింగ్ చేసే ప్రజలకు సూచనలు:**

ఉదయం పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో హైవేలు, ప్రధాన రోడ్లపై వాకింగ్ చేయడం ప్రమాదకరం. విజిబిలిటీ తగ్గిన సమయంలో డ్రైవర్లకు ముందున్న వ్యక్తులు కనిపించకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు అధికంగా ఉంటుంది. వాకింగ్ కోసం గ్రౌండ్లు, కాలనీలు, పార్కులు వంటి సురక్షిత ప్రదేశాలను వినియోగించాలి. రోడ్డు పక్కన నడవాల్సి వస్తే రెఫ్లెక్టివ్ లేదా లైట్ కలర్ దుస్తులు ధరించాలి. పిల్లలు, వృద్ధులు, మహిళలు రోడ్డు పక్కన వాకింగ్ చేయకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. పొగమంచు ఎక్కువగా ఉండే ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు, అలాగే రాత్రి 8 గంటల తర్వాత అత్యవసర పరిస్థితులు తప్ప అనవసర ప్రయాణాలు చేయవద్దని ఎస్పీ సూచించారు. కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. “ప్రతి పౌరుడి ప్రాణ భద్రతే మా ప్రాముఖ్యత. పొగమంచు సమయంలో తగ్గిన విజిబిలిటీ ప్రమాదాలకు దారి తీస్తుంది. డ్రైవర్లు, వాకింగ్ చేసే వారు సూచనలు తప్పనిసరిగా పాటిస్తేనే ప్రాణాలను కాపాడుకోవచ్చు,” అని ఎస్పీ నితిక పంత్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా 112కు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# కాంగ్రెస్ సర్పంచుల ఘన విజయం

**డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను కలిసిన నూతన సర్పంచులు**

**కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు స్వతంత్ర సర్పంచులు**

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో తొలి విడతగా నిర్వహించిన పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఈ నేపథ్యంలో శనివారం ఆసిఫాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను నూతనంగా ఎన్నికైన సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క నూతన సర్పంచులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనకు కట్టుబడి ఉందని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విశ్వాసం ఉంచి విజయం అందించారని, ఇది పార్టీ శ్రేణుల నిరంతర కృషికి నిదర్శనమని సుగుణక్క పేర్కొన్నారు. గ్రామాల్లో ఎదురయ్యే ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకురావాలని, సర్పంచులకు ఎల్లప్పుడూ తన మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.



**స్వతంత్ర సర్పంచుల కాంగ్రెస్ పార్టీలో చేరిక**

ఈ కార్యక్రమంలో పలువురు స్వతంత్రంగా ఎన్నికైన సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నార్నూర్ మండలం నాగల్కొండ సర్పంచ్ కుంరం మహదు, జైనూర్ మండలం ఆశపెల్లి సర్పంచ్ మరప రవీందర్, ఆంద్ గూడ సర్పంచ్ గారూలే గంగాసాగర్, కెరమెరి మండలం సాంగ్వి సర్పంచ్ కరపెత విమల, సిర్పూర్%-%యు మండలం రాగాపూర్ సర్పంచ్ ఆత్రం విజయం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో డబ్బుల లావాదేవీలు ఇచ్చినవారికీ తీసుకున్నవారికీ కఠిన శిక్షలు విధించాలి

**ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ డిసెంబర్ 13:** ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా గ్రామీణ ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన సర్పంచ్ ఎన్నికలు నేడు డబ్బుల లావాదేవీలకు వేదికగా మారుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఓటర్లకు డబ్బులు ఇచ్చి ఓట్లు కొన్న తరువాత, ఎన్నిక ముగిసిన వెంటనే అదే డబ్బును వివిధ రూపాల్లో తిరిగి వసూలు చేసే అక్రమాలు జరుగుతున్నాయన్న గుసగుసలు గ్రామాల్లో కలకలం రేపుతున్నాయి. ఎన్నికల ముందు "సహాయం" పేరుతో డబ్బులు పంచిన కొందరు అభ్యర్థులు, గెలిచిన తర్వాత అభివృద్ధి పనులు, పథకాలు, అనుమతుల పేరుతో ప్రజలపై ఒత్తిళ్లు తెచ్చి వెనక్కి తీసుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో ఓటు హక్కు కోల్పోయిన భావనతో పాటు ఆర్థికంగా కూడా నష్టపోతున్నామని వారు వాపోతున్నారు. ఈ డబ్బుల రాజకీయాల కారణంగా గ్రామాభివృద్ధి పూర్తిగా వెనుకబడుతోందని ప్రజా జ్యోతి తెలుసుకుంది. రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు పక్కన పడిపోతుండగా, అధికారంలో ఉన్నవారు ఖర్చు పెట్టిన డబ్బును తిరిగి దోచుకునే దిశగా మాత్రమే దృష్టి పెడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ




పరిస్థితిపై ప్రజలు, సామాజిక కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో డబ్బులు ఇచ్చిన వారిపై మాత్రమే కాకుండా, స్వీకరించిన వారిపైనా సమానంగా కఠిన శిక్షలు విధించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల సంఘం, పోలీస్ శాఖలు తక్షణమే దర్యాప్తు చేపట్టి, కేసులు నమోదు చేసి, జైలు శిక్షలు విధించడమే కాకుండా భవిష్యత్ ఎన్నికల్లో పోటీ చేసే హక్కును రద్దు చేయాలని కోరుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ఓటు పవిత్రతను రక్షించాల్సిన అవసరం ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. డబ్బుతో కొనుగోలు చేసిన పాలన ప్రజల నమ్మకంతో నడిచే గ్రామ పాలన కావాలని కోరుతూ, సర్పంచ్ ఎన్నికల్లో డబ్బుల లావాదేవీలకు కఠినమైన అడ్డుకట్ట వేయాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నన్ను వాడుకొని వదిలేసింది

**మాజీ సర్పంచ్ కుమ్మరి శేఖర్ ఆవేదన**

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి:** గత ఐదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్‌గా పనిచేశానని, అయితే ఈసారి తనకు అవకాశం ఇవ్వకుండా మరో వ్యక్తిని పార్టీ అభ్యర్థిగా బరిలో దింపారని మాజీ సర్పంచ్ కుమ్మరి శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం ఐదేళ్ల పాటు అంకితభావంతో పనిచేశానని, గ్రామ అభివృద్ధికి కృషి చేసినప్పటికీ పార్టీ నాయకత్వం తనను పక్కన పెట్టిందని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే తన సేవలను వినియోగించుకుని, ఇప్పుడు అవకాశమివ్వకుండా వదిలేశారని విమర్శించారు. తనను అభ్యర్థిగా ప్రకటించకపోవడంపై తీవ్ర మనస్తాపానికి గురయ్యానని, పార్టీ నిర్ణయం తనను బాధించిందన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు న్యాయం జరగకపోతే ఇలాంటి పరిణామాలే వస్తాయని తెలిపారు.





# సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్‌కో నుంచి రావలసిన 43,600 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి

**సింగరేణికి వేలంపాటలో అన్ని గనులు కేటాయించాలి**

**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్**

**మంచిర్యాల, 13, డిసెంబర్ ( ప్రజా జ్యోతి ):** కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి బీఎంఎస్ నాయకులు పి.మాధవ నాయక్ (ఏబీకేఎంఎస్ కార్యదర్శి), టీఎస్ పవన్ కుమార్ (చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ)లు ప్రత్యేకంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గదిలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నైని-వీకే-7, పూసపల్లి దొర్లి తదితర గనులకు అనుమతులు మంజూరు చేసి బొగ్గు ఉత్పత్తికి సింగరేణి అభివృద్ధికి సహకరించినందుకు బీఎంఎస్ యూనియన్ తరపున కేంద్ర మంత్రికి అభినందనలు తెలిపా రు. అలాగే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్కో నుంచి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి కి విజ్ఞప్తి చేశారు.విజ్ఞప్తి చేశారు. సుమారు 43 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో సింగరేణి సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి సంస్థ అభివృద్ధి దృష్ట్యా, తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా కొత్త గనుల కేటాయింపు, అలాగే విద్యుత్ ఉత్పత్తి రంగంలో, ముఖ్యంగా సోలార్ విద్యుత్ విస్తరణకు అవసరమైన అవకాశాలను కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి సింగరేణి యాజమాన్యం కోల్ మినిస్ట్రీకి పంపిన ప్రతి ఫైల్‌ను అత్యంత సానుకూలంగా పరిశీలించి, దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తూ సింగరేణి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కాకా సమావేశానికి విచ్చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బొకే ఇచ్చి స్వాగతం పలికారు.



# మంత్రి ఇలాకాలో ఆగని అక్రమ ఇసుక దందా..

విచారణకు ఆదేశాలు జారీ చేశారు. కోటపల్లి మండలం కొల్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఓ ఇసుక క్వారీ నిర్వాహకులు ప్రభుత్వ స్థలంలోని మట్టిని అక్రమంగా తవ్వి నిబంధనలకు విరుద్ధంగా గోదావరి నదిలో నాలుగున్నర కిలోమీటర్ల మేర తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేయడమే కాకుండా గోదావరి నది నుండి అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపడుతూ భారీ అక్రమానికి తెర లేపడం, లోడింగ్ చార్జీల పేరున డ్రైవర్ల వద్ద నుండి దొడ్డురకం ఇసుకకు 2500 రూపాయలు, సన్నరకం ఇసుక లోడింగ్ కు 7000 రూపాయల వరకూ వసూలు చేస్తూ క్వారీ నిర్వాహకులు భారీ దోపిడీకి పాల్పడుతున్నారని, ఈ వ్యవహారంలో పలువురు టీఎస్ఎండీసీ హస్తం సైతం ఉండగా, విచారణ నిర్వహించిన అధికారులు తూతూ మంత్రంగా విచారణ నిర్వహించి ఇసుక క్వారీ నిర్వాహకుల అక్రమాలను కప్పిపుచ్చి ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు సమర్పించినట్లు సమాచారం. అయితే ఇసుక క్వారీలో జరుగుతున్న అక్రమాలపై విచారణ ముగిసిపోవడంతో క్వారీ నిర్వాహకుల ఆగడాలకు హద్దు లేకుండా పోయిందని, గోదావరి నదిలో ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు గుండా అక్రమ ఇసుక తవ్వకాలు నిర్వహించడంతో పాటు డ్రైవర్ల వద్ద దోపిడీని యథావిధిగా సాగిస్తున్నారని, ఇటీవలే మహబూబ్ నగర్ కు చెందిన ఓ డ్రైవర్ లోడింగ్ ఛార్జీ ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే తన లారీని లోడ్ చేయకుండా క్వారీ నిర్వాహకులు పక్కన పెట్టేసారని, వారి దోపిడీని గురించి పోలీసులకు పిర్యాదు చేసినా వారు స్పందించలేదని, వేరే దారి లేక లోడింగ్ ఛార్జీ ఇచ్చి లారీలో ఇసుక నింపుకొని వెళ్లినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇదే తరహాలో నిత్యం వందలాది లారీ డ్రైవర్ల వద్ద లక్షలాది రూపాయలు తీసుకుంటూ భారీగా సొమ్ము చేసుకుంటున్నా అధికారులు మామూలుగానే తీసుకుంటూ, గోదావరి నుండి అక్రమ ఇసుక తవ్వకాలు నిర్వహించినా క్వారీ నిర్వాహకుల అక్రమాలకు కొమ్ము కాస్తున్నారని, తన నియోజకవర్గంలో అక్రమ ఇసుక దందాను ఉపేక్షించబోమని ప్రతిపక్ష నేతలకు సవాళ్లు విసురుతున్న మంత్రికి సైతం మచ్చ తీసుకువచ్చేలా అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కొల్లూరు ఇసుక క్వారీలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ నిర్వహించి అక్రమాలకు పాల్పడుతున్న క్వారీ నిర్వాహకులపై, వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## దిక్కున్న చోట చెప్పుకోమంటున్నారు..

కొల్లూరు ఇసుక క్వారీలో క్వారీ నిర్వాహకులు లోడింగ్ ఛార్జి పేరుతో భారీగా దోచుకుంటున్నారు. లోడింగ్ ఛార్జి ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించినందుకు నా లారీని లోడ్ చేయకుండా పక్కన పెట్టి దిక్కున్నచోట చెప్పుకోమన్నారు. వారి మాటలతో విసిగి పోలీసులకు మూడు సార్లు ఫోన్ చేసి సమాచారం అందించా. అయినా పోలీసులు స్పందించలేదు. చేసేదేం లేక లోడింగ్ ఛార్జి ఇచ్చి ఇసుక లోడ్ చేసుకొని వచ్చాను. క్వారీ నిర్వాహకులు ఇంతగా డ్రైవర్లను దోచుకుంటున్నా అధికారులు స్పందించకపోవడం దారుణం. కడుపు మాడ్చుకుంటూ పైసా పైసా కూడగట్టుకుంటే క్వారీ నిర్వాహకులు మా లాంటి డ్రైవర్లను దోచుకుంటున్నారు. ఇప్పటికైనా ఇసుక క్వారీ నిర్వాహకుల దోపిడీని అధికారులు అరికట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.ం

*- లారీ డ్రైవర్ లాలయ్య, మహబూబ్ నగర్*

# ఖానాపూర్ లో గల్ఫ్ దేశాలకు వెళ్లే వ్యక్తులకు ముందస్తు అవగాహన

**ఖానాపూర్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి ):** గల్ఫ్ దేశాలకు ఉద్యోగం కోసం వెళ్లాలనుకునే ఆశావహులకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రవాస మిత్ర లేబర్ బృందం ఆధ్వర్యంలో శనివారం ముందస్తు ప్రయాణ అవగాహన శిక్షణ (ప్రీ డిపార్చర్ ట్రైనింగ్ అండ్ ఓరియెంటేషన్ - పిడిఓటి) కార్యక్రమాన్ని నిర్వహించారు స్వదేశ్ పరికిప%శీ%డ్ల మాట్లాడుతూ గల్ఫ్ దేశాల్లో పనిచేసే సమయంలో ఎదురయ్యే పరిస్థితులు, అక్కడి చట్టాలు, సంస్కృతి, పని విధానాలు, భద్రతా నిబంధనలు, వేతనాలు, ఒప్పందాల వివరాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు, ఎంబసీల హెల్ప్‌లైన్ నంబర్లు, సహాయక సంస్థల సమాచారాన్ని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ ఆర్ ఐ అడ్వైసరీ కమిటి రాష్ట్ర సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి గల్ఫ్ కార్మికుల సందేహాలకు, సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై హెల్ప్ లైన్ నెంబరు о91 94910 53622 కు, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ హైదరాబాద్ లోని 'క్షేత్రియ ప్రవాసీ సహాయత కేంద్రం' హెల్ప్ లైన్ నెంబర్ о91 40 2777 2557 కు సమాచార నిమిత్తం సంప్రదించాలన్నారు నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 1393 కు అంతేగాక హైదరాబాద్లో



గల బేగంపేట లోని ప్రజా భవన్ లో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో స్వయంగా వినతిపత్రాలు ఇచ్చిన పరిష్కారం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం లో ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సాయిండ్ల రాజయ్య పాల్గొని రిక్రూట్మెంట్ ఏజెన్సీ కి ప్రభుత్వం పేర్కొన్న రుసుము చెల్లించి కార్మికులు రసీదు తప్పక పొందాలి, సోషల్ మీడియా ద్వారా వచ్చే ఉద్యోగ ప్రకటనలు నమ్మి మోసపోకుండా చూసుకోవాలని, భీమా తప్పక చేయించుకొని వెళ్లాలని కోరారు. ఢిల్లీ కెనెడియన్ హై కమీషన్ రిటైర్డ్ అధికారి, నిర్మల్ వాసి డా. టి. సంపత్ కుమార్ సూచనలుచేసారు యూనియన్ కోఆర్డినేటర్ కంటం రాజకుమార్, దుబాయ్ రిటర్న్ ని కార్మికులు చిన్న మల్లేష్, మహేందర్, సోన్న మహేష్, అమృత రాజు,బొమ్మడ్ల సంతోష్,వకీల్, వివిధ మండలాల గల్ఫ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఆశయంతో ఉన్నవాడికే అధికారం ఇవ్వండి

**సర్పంచ్ అభ్యర్థి మమ్మాయి రమేష్**

**బాసర ప్రజా జ్యోతి డిసెంబర్ 13 :** ఆశతో ఉన్నవాడికి అధికారమిస్తే దోచుకుంటారు అదే ఆశయంతో ఉన్న వారికి అధికారం అందిస్తే గ్రామ అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ అభ్యర్థి మమ్మాయి మ్మాయి రమేష్ అన్నారు బాసరలో సర్పంచ్ ఎన్నికల భాగంగా శనివారం ఎన్నికల ప్రచారాన్ని మామ్మాయి రమేష్ కార్యకర్తలతో నిర్వహించారు గ్రామంలోని ప్రతి వీధిలోకి వెళ్లి ఇంటింటికి తన ప్రచారాన్ని నిర్వహించారు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి అంటే ఆశయంతో ఉన్నవారికి తమ ఓటు వేసి గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు బాసరలో నెలకొన్న అనేక సమస్యలు నిరుద్యోగ సమస్య మరియు మంచినీటి సమస్య రోడ్డు సమస్య ఇలా అనేక సమస్యలను పరిష్కరిస్తాననిఅలాగే వృద్ధులకు వికలాంగులకు మహిళలకు పింఛన్లు అందే విధంగా చూస్తానని ఆయన అన్నారు తమ ఓటును టూత్ పేస్ట్ గుర్తుపై వేసి తనను అధిక మెజారిటీతో ఉంచాలని ఆయన కోరారు వీరి వెంట తమ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఖానాపూర్ నియోజకవర్గంలోని 196 సర్పంచ్ స్థానాల్లో 147 కాంగ్రెస్ కైవసం

**నూతన సర్పంచులకు సన్మానం చేసిన ఎమ్మెల్యే బొజ్జో పటేల్**

**ఖానాపూర్ డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి ):** ఖానాపూర్ నియోజకవర్గంలో మొదటి విడత జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 196 స్థానాలకు 147 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేస్తుందని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు ఖానాపూర్ కడెం దస్తురాబాద్ పెంబి మండలాలలోని వివిధ గ్రామాల్లో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను ఖానాపూర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గెలుపొందిన అభ్యర్థులు ప్రజాక్షేత్రంలో ఉండి అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్షించి తీర్చాలన్నారు పార్టీ అభ్యర్థులను నిలిపిన చోట మళ్లీ మన పార్టీ అభ్యర్థులే ఎన్నికల బరిలో ఉండడం వల్ల నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు నియోజకవర్గంలో గెలిచిన అభ్యర్థుల్లో స్వతంత్ర అభ్యర్థులు అధికార పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని గ్రామాల అభివృద్ధి కోసం అందరు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు దొనకని దయానంద్ నిమ్మల రమేష్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ రాజుల సత్యం కావలి సంతోష్ అంకం రాజేందర్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు షౌకత్ పాషా మొదటి సత్యనారాయణ బాల సంకుల రాజేందర్ శ్రీపాద శేషాద్రి తదితరులు పాల్గొన్నారు



# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా



సర్పంచ్ అభ్యర్థి తీగల వెంకటేష్ గౌడ్ బాసర మండల కేంద్రంలో శనివారం సర్పంచ్ ఎన్నికలు భాగంగా ప్రచారం జోరుగా సాగుతుంది సర్పంచ్ అభ్యర్థి తీగల వెంకటేష్ గౌడ్ తన పార్టీ కార్యకర్తలతో గ్రామంలోని ప్రతి వీధిలో ఎన్నికల ప్రచారాన్ని ఉమ్మరంగా కొనసాగిస్తున్నారు తనను ఆదరించి తమ ఓటును పన గుర్తుపై వేసి అధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామస్తులను ఆయన కోరారు గ్రామంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలతో పాటు ఆయా పతాకాలన్నిటిని అందే విధంగా చూస్తానని అదేవిధంగా గ్రామంలో మంచినీటి సౌకర్యం రోడ్ సౌకర్యాలు మెరుగుపరుస్తారని యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఆయన అన్నారు

## ఖానాపూర్ మండలంలో ఎన్నికైనసిపిఐ (ఎం ఎల్)మాస్ లైన్ పార్టీ ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం

**ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య**



**ఖానాపూర్ డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామపంచాయతీలో వార్డ్ సభ్యులు గా గెలిచి ఉపసర్పంచ్ గా ఎన్నికైన చిట్యాల పెద్దిరాజు, కొలాం గూడ గ్రామపంచాయతీలో వార్డ్ మెంబర్ గా ఏకగ్రీవమై గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికైన సిడాం సోనే రావు,లను అలాగే కోలాం గూడ జిపి లోని 1 వార్డ్ మెంబర్ గా ఎన్నికైన లాల్ రావు, పాత తర్లపాడు గ్రామపంచాయతీలోని 1 వ వార్డ్ మెంబర్ గా ఎన్నికైన కొమరం మంతు ,బావా పూర్ (కే) గ్రామంలోని 7 వ వార్డు లో గెలిచిన వార్డు మెంబర్ కుర్మా లింగవ్వ లకు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఖానాపూర్ పార్టీ కార్యాలయంలో సన్మానించారు ఈ సందర్భంగా నందిరామయ్య మాట్లాడుతూ ఎన్నిక కాబడిన ఉపసర్పంచ్ లు , వార్డు మెంబర్లు వచ్చే ఐదేళ్లలో ప్రజల పక్షాన నిలబడి గ్రామాల అభివృద్ధికి వార్డుల పరిధిలో అభివృద్ధికి పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండలం మాస్ లైన్ పార్టీ నాయకులు జక్కుల రాజన్న ,ఆయా గ్రామాల పార్టీ సభ్యులు నాయకులు దుర్వ సంతోష్, రమేష్, నాగోరావు, తోటపెల్లి రాజేష్, నవీన్, శేఖర్, గోనే లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

# శరణు ఘోషతో మారుమోగిన బాసర



**బాసర డిసెంబర్ 13 ప్రజా జ్యోతి :** బాసర పుణ్యక్షేత్రం శనివారం అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారుమోగింది బాసర మండల కేంద్రంలోజిడ్డు సుభాష్ స్వామి తన నివాసంలో అయ్యప్ప పడి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.గురు స్వామి కిష్టా గౌడ్ సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం అయ్యప్ప స్వామికి అభిషేక, గణపతి పూజ, పుష్పార్చన,మంత్ర పూజ కార్యక్రమాలు చేపట్టారు.అనంతరం అయ్యప్ప స్వాముల శరణ ఘోషతో అయ్యప్ప స్వాముల భజన,శరణ ఘోషతో మారుమోగింది. అయ్యప్ప పడిపూజ మహోత్సములో 18 మెట్ల కలశపూజ పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగడంతో బాసర గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములకు జిడ్డు సుభాష్ యాదవ్ గురు స్వామి 14వ పడిపూజలు చేసి అయ్యప్ప స్వాములకు, భక్తులకు భిక్ష ప్రసాదాన్ని అందజేశారు.

# మంత్రాల చేతబడి అనుమానంతో వ్యక్తి దారుణ హత్య

- వీధిన పడ్డ పలు కుటుంబాలు
- మూఢనమ్మకాలు నమ్మరాదు నేరస్తులకు శిక్ష తప్పదు
- అడిషనల్ ఎస్పీ దేశిరెడ్డి ఉపేంద్ర రెడ్డి వెల్లడి

**ఖానాపూర్ డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):** మంత్రాలు చేతబడి అనుమానంతో ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన ఖానాపూర్ పోలీస్ సర్కిల్లో సంచలనం రేపింది. హత్య జరిగిన 24 గంటల లోపే పోలీసులు ఛేదించి నిందితులను పట్టుకున్నారు ఈ మేరకు నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీ దేశి రెడ్డి ఉపేంద్ర రెడ్డి శనివారం సాయంత్రం ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో వివరాలను తెలియజేశారు కడం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉడుంపూర్ సమీప గ్రామమైన గండి గోపాల్పూర్ గ్రామంలో కేవలం ఎనిమిది కుటుంబాలే నివాసం ఉంటున్నాయని అందరూ ఒకే వర్గం నాయకపోడు సామాజిక వర్గం కావడం వల్ల దీంట్లో రెండు కుటుంబాలకు మంత్రాలు చేతబడి చేశాడని నేపంతో దేశిని భీమయ్య (60)అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన మూతి నరేష్,మూతి మల్లేష్ అన్నదమ్ములు గురువారం 10 గంటల రాత్రి చలికాస్తున్న సమయంలో భీమయ్య తలపై కొట్టి అడ్డు వచ్చిన మృతుని తల్లి రోగస్తులు వృద్ధ గంగమ్మ(78) పై దాడి చేసి భీమయ్యను పక్కనే ఉన్న అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి కాల్చివేశారని అన్నారు ఈ విషయం మృతురాలి కూతురు ఇస్లాంపూర్ లో ఉంటున్న లక్ష్మికి తెలిసి కడెం పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయడంతో ఎస్సై సాయికిరణ్ కేసు నమోదు చేసుకున్నారని అనంతరం ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ ఎస్సై సిబ్బందితోపాటు శుక్రవారం నేరస్థులను అదుపులోకి తీసుకొని సాయంత్రం



సంఘటన స్థలానికి వెళ్లి కాల్చివేయబడ్డ మృతుని కొన్ని అవయాలు తీసుకొని డిఎన్ఏ పరీక్షలకు పంపినట్లు అడిషనల్ఎస్ పి వివరించారు అదుపులో తీసుకున్న నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్కు పంపుతున్నట్లు తెలిపారు

**మూఢనమ్మకాలు నమ్మరాదు**

మూఢనమ్మకాల తో మంత్రాలంటూ చేతబడులంటూ వ్యక్తిని దారుణంగా చంపి ఆయన కుటుంబంతో పాటు నేరం చేసిన మరో రెండు కుటుంబాలు మొత్తం 3 కుటుంబాలు రోడ్డునబృందాలతో పడ్డాయని మూఢ నమ్మ కాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత బృందాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు నేరం చేసిన వ్యక్తులకు శిక్ష తప్పదని పూర్తిస్థాయి డీఎన్ఏ నివేదిక అంధగానే కోర్టు కప్పగించి శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు 24 గంటల్లో కేసును చేదించిన ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ కడెం ఎస్సై సాయి కిరణ్ లను అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి అభినందించారు

# హాలికుల.. హర్తాల్

- సోయా కొనుగోళ్ల నిలిపివేత రైతుల నిరసన
- చేతిలో సోయా పంట రైతులకు తంట
- కాంటలేక కన్నీరు
- అన్నదాతలకు అమ్ముకోవడంలో తప్పని తిప్పలు
- పంటను పండించడంలో కష్టాలు ఒక ఎత్తు అమ్ముకో లేక చిత్తు
- పభుత్వం అధికారులు వెంటనే సోయా పంటను కొనుగోలు చేయాలి
- బోథ్ ప్రాంత రైతులు

**బోథ్, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** వ్యవసాయ ఆధారిత గ్రామీణ భారతం, 70 శాతం మంది ప్రజలకు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయమే జీవనాధారం. రుతుపవన వ్యవస్థ పై ఆధారపడి పంటలను పండిస్తున్న ఈ దేశ రైతు . ఉన్న వనరులతో కష్టా నష్టాలు ఎన్ని ఎదురైనా పరితపించి పంటను పండించి పదిమందికి అన్నం పెట్టాలని ఆలోచన ఉన్న శ్రామికులు అరుదైన అన్నదాతలు. ఒక పంటను పండించాలంటే ఆరుగాలం శ్రమపడి కష్టపడితేగానీ ఐదు వేళ్ళూ అన్నదాతలతో పాటుగా ప్రజలకు వెళ్లలేని పరిస్థితి. అటువంటి స్థితిలో రైతులు పండించడం ఒక ఎత్తు అయితే అమ్ముకోవడం కోసం అన్నదాతలు ఆందోళన చేపట్టిన దుస్థితి ప్రస్తుత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే శనివారం బోథ్ మండల కేంద్రంలో మార్కెట్ ఆధ్వర్యంలో పిఏసిఎస్ ద్వారా సోయా కొనుగోలను నిలిపివేయడంతో రైతులు ధర్నా నిర్వహించి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా బోథ్ ప్రాంత రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చుతూ, ప్రభుత్వం పూర్తిస్థాయిలో సోయా పంటను కొనుగోలు చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. పంటలను పండించి అమ్ముకోవడం కోసం రైతులను పరేషన్ చేయడం ప్రభుత్వ లక్ష్యంగా మారిందేమోనని అనుమానం వస్తుందని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వము అధికారులు కన్ను తెరిచి



అన్నదాతలకు అన్యాయం కాకుండా న్యాయం చేయాలని వేడుకున్నారు. అనంతరం పోలీసు మార్కెట్ సెక్రటరీ లు నచ్చజెప్పడంతో రైతులు తమ ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వరుసగా తల్లి కొడుకు భార్యాభర్తలను వరించిన సర్పంచ్ పదవి





ఖానాపూర్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి): ఖానాపూర్ మండలంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో వరుసగా తల్లి కొడుకులను భార్యాభర్తలను సర్పంచ్ పదవి వివరించింది సత్తనపల్లి గ్రామంలో గడచిన సర్పంచ్ పదవిలో సిర్ల లక్ష్మి బీసీ మహిళగా గెలుపొందగా ప్రస్తుతం జరిగిన ఎన్నికలు తాజా మాజీ సర్పంచ్ కుమారుడు సిర్ల విజయ్ ఆనంద్ సమీప అభ్యర్థులపై 153 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా మండలంలోని మరో గ్రామమైన బాదన కుర్తిలో తాజా మాజీ సర్పంచ్ పార్శ్వపు శ్రీనివాస్ ఉండగా ప్రస్తుతం ఎన్నికల్లో బీసీ మహిళ రిజర్వేషన్ కాగా ఆయన సతీమణి పార్శ్వపు రోహితను పోటీ చేయించగా 119 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు ఇలా వరుసగా తల్లి తనయులు భార్యాభర్తలు పోటీలో గెలవడం గమనార్హం అలాగే మండలంలోని బావా పూర్( కె) గ్రామంలో తండ్రి గత 20 సంవత్సరాల క్రితం ఎస్సీ రిజర్వేషన్ లో మైస రాజారాం సర్పంచ్ గా గెలవగా ప్రస్తుతం అదే రిజర్వేషన్లో తనయుడు మైస రాజేష్ 46 ఓట్ల మెజారిటీతో గెలుపొంది ఇలా ఖానాపూర్ మండలంలో వినూత్న రీతిలో పదవులు పొందారు

# నేడే రెండవ విడత పంచాయితీ పోలింగ్, ఎనిమిది మండలాల్లోఏర్పాట్లు పూర్తి

**ఓటర్లందరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించు కోవాలి**

**జిల్లా కలెక్టర్ రా జర్షి షా**



ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 13, ( ప్రజా జ్యోతి ): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నేడు రెండవ విడత పంచాయ తీ పోలింగ్ జరగనుంది. ఇదివ రకు మొదటి విడత గ్రామపం చాయతీ ఎన్నికలు పూర్తి అ యిన విషయం పాఠకులకు విధితమే. అయితే రెండో విడ తకు కూడా అధికారులు సిద్ధ మయ్యారు. ఆదిలాబాద్ జి ల్లాలో ఈరోజు 8 మండలాల్లో పంచాయతీ ఎన్నికలు జరగ నున్నాయి. ఇందులో భాగంగా అ ధికారులు పంచాయతీ ఎ న్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లందరూ బాధ్యత గా ఓటు హక్కును వినియోగించి వంద శాతం పోలింగ్ కు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శనివారం బోరజ్, జైనథ్, బేల, సాత్నాల మండలాల్లోని పో లింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఆయన ప రిశీలించి ఏర్పాట్లపై సిబ్బందికి సూచనలు చేశారు. డిసెంబర్ 14న ఉదయం 7 గంటల నుం చి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలి పారు. ఓటర్ స్లిప్‌తో పాటు 18 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకు రావాల ని, చివరి సమయంలో గందర గోళం లేకుండా నిర్ణీతసమయం లోనే పోలింగ్ ప్రక్రియపూర్తి చే యాలని సూచించారు. పోలిం గ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదని,సహాయ కేం ద్రాలు ఏర్పాటు చేసినట్లు చె ప్పారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లకు సీల్ వేసి ఏజెంట్ల సంతకాలు తీసుకోవా లని, మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించి పార దర్శ కంగా, ప్రశాంతంగా పూర్తి చే యాలని అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో స్థా నిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వం శీ కృష్ణ, ఇతర అధికారులు పా ల్గొన్నారు.

# మసాయి పేట సర్పంచ్ దుర్గం ల హరికను సన్మానించిన ప్ర ముఖ వైద్యుడు



కడెం, డిసెంబర్ 13(ప్రజా జ్యోతి ): ఇటీవల జరిగిన స్థానిక సర్పం చ్ ఎన్నికల ఫలితాలలో కడెం మండలం మసాయి పేట గ్రా మానికి చెందిన దుర్గం లహరిక రాజేష్ అత్యధిక మెజారిటీతో సర్పంచ్ గా ఎన్నికయ్యారు. అయితే శనివారం ఖానాపూర్ కు చెందిన ప్రముఖ డాక్టర్ కిరణ్ కుమార్, ఖానాపూర్ గుడ్ మా ర్నింగ్, మారథాన్ గ్రూప్ సభ్యు లు మాసాయిపేట గ్రామపంచా యతీ వద్ద దుర్గం లహరిక రా జేష్ ను శాలువాతోసన్మానించి అభినందనలు తెలియ జేశా రు. ఈ సందర్భంగా డాక్టర్ కిర ణ్ కుమార్ మాట్లాడుతూ యు వ నాయకులు దుర్గం లహరిక రాజేష్ ను సర్పంచ్ గా గెలిపిం చిన మాసాయిపేట గ్రామ ప్రజ లకు అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధే ధ్యేయంగా దు ర్గం లహరిక రాజేష్ గ్రామంలో మంచి పేరు సాధించాలని ఈ సందర్భంగా కోరారు. అనంత రం రాజేష్ ను పలువురు అభి నందించారు. ఇందులో నువ్వు ల రాజేందర్ , రాజు గౌడ్, బుర్ర పోష గౌడ్, బుర్ర రాజకుమార్, నీలి అరవింద్, గొల్లపల్లి రవికు మార్, ఆరెపల్లి రమేష్, సీతా రాం తదితరులు ఉన్నారు.



# అనుమతులు లేనిదే డీజేలు నిర్వహించరాదు

**గ్రామపంచాయతీ ఎన్నికల సం దర్భంగా డీజే యజమానుల తో సమావేశం**

**నిబంధనలు ఉల్లంఘించిన డీ జేలు, వాహనాలు సీజ్ చేస్తూ, క్రిమినల్ కేసులు నమోదు చే యబడతాయి : టూ టౌన్ సీఐ కె నాగరాజు**

ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 13, (ప్రజా జ్యోతి): రెండవ విడత గ్రామపంచాయ తీ ఎన్నికల సందర్భంగా గెలు పొందిన అభ్యర్థులు విజయో త్సవ ర్యాలీలు అనుమతులు లేనిదే నిర్వహించరాదని, విజ యోత్సవ ర్యాలీలలో డీజే ల కు ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవాల్సిందిగా టూ టౌన్ సిఐ కె నాగరాజు తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు విజ యోత్సవ ర్యాలీలలో నిర్ణీత సౌండ్ డిసిబెల్స్ కి మించి డీజే లను నిర్వహించకూడదని తెలి పారు. పరిమితమైన సౌండ్స్ తో, కోర్టు నిర్దేశించిన ప్రకారం డీజే లను నిర్వహించాలని తె లిపారు. నిబంధనల అతి క్ర మించి ప్రవర్తించిన వారి డీజే లను సీజ్ చేయబడతాయని, వారి వాహనాలను స్వాధీనం చేసుకోబడతాయని, వారిపై క్రి మినల్ కేసులు నమోదు చే య బడతాయని హెచ్చరించారు.

# రెండో విడత ఎన్నికల నిర్వహణలో ఎలాంటి తప్పులకు తావు లేదు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




నిర్మల్, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) : నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి, మండలాల వారీగా కౌంటర్లను పరిశీలించారు. సిబ్బంది సమయానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించి నిర్బంధాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు పంపాలని తెలిపారు. సిబ్బందికి భోజనం, త్రాగునీరు వంటి సౌకర్యాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, రెండో విడత ఎన్నికలను పటిష్ట పోలీసు బందోబస్తుతో శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సోన్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి, విధులను జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రెండో విడతకు రెఢీ



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 13,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా నందు రెండవ విడత 8 మండలాల లో జరగనున్న గ్రామపంచాయ తీ ఎన్నికలకు జిల్లా పోలీసు వ్యవస్థ పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన ఐపిఎస్ తెలి యజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండవ విడతలో భాగంగా 8 మండలాలలో ఎన్నికలు జర గనుండగా అందులో 39 క్లస్ట ర్లు, 36 రూట్ లతో, 156 గ్రా మాల నందు 192 పోలింగ్ లొ కేషన్లో ఎన్నికలు జరగనున్నా యి. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 962 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందో బస్తును ఏర్పాటు చేయడం జ రిగింది అని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా ఎస్పీ స్వయంగా 38 గ్రామాల లో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, ప్రజలను ఓటు హక్కు పై అవగాహన కల్పించి నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రలో భాలకు గురి కాకూడదని తెలి పారు. ఈరోజు నుండి పోలింగ్ స్టేషన్లో పరిధిలో 163 బి ఎన్ ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు లో ఉంటుందని, ప్రజలు గుమ్మి గూడి ఉండకుండా, గొడవలకు అల్లర్లకు దారి తీయకుండా ప్ర శాంతంగా ఓటు హక్కును విని యోగించుకొని ఇళ్లకు చేరుకో వాలని తెలిపారు. ఇప్పటి వర కు జిల్లాలో సమస్యలు సృష్టిం చేటువంటి వారిని, ఎన్నిక ల ను గొడవలు సృష్టించే వారిని 598 మందిని బైండోవర్ చేయ డం జరిగిందన్నారు.ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 20 మంది వద్ద ఉన్న ఆయు ధాలను సేఫ్ డిపాజిట్ చేయ డం జరిగిందన్నారు. ఈ బందో బస్తు నందు ఫారెస్ట్, టీజీఎస్పి, ఎసిటిపిసి సిబ్బంది పాల్గొంటు న్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తం గా మూడు విడతలలో 128 (42 రెండవ విడత) క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్ ఉండగా అందులో ప్రత్యేకంగా స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఎటువంటి సమాచార వ్యవస్థ లేనటువంటి 31 (11 రెండవ విడత) షాడో ఏరియా లలో ప్రత్యేకంగా కమ్యూని కేష న్ వ్యవస్థ ద్వారా విహెచ్ఎఫ్ సెట్లను ఏర్పాటు చేయడం జరి గింది. బందోబస్తు ప్రక్రియలో 2 2 స్టాటిక్ ఫోర్స్(ఎస్సై స్థాయి అధికారులు) , పోలింగ్ స్టేషన్లో, క్లస్టర్లలో, రూట్ మొబైల్స్ లో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకిం గ్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావర ణంలో నిర్వహించేలా పటిష్ట మైన చర్యలు చేపట్టినట్లు తెలి పారు. ఈ బందోబస్తు లో ము గ్గురు అదనపు ఎస్పీలు, నలు గురు డిఎస్పీలు, 21 మంది సీఐలు, 48 ఎస్సై లతో, మహి ళా సిబ్బంది, హోంగార్డ్స్, రిజ ర్వు సిబ్బంది, సాయుధ సిబ్బం ది, స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ప్రక్రియ కొనసాగు తుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అ మలులో ఉంటుందని 100 మీ టర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్ర త్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని, ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపా రు. పోలింగ్ కేంద్రాలలోనికి సె ల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధిం చిన వాటికి అనుమతులు ఉం డవని తెలిపారు. పోలింగ్ కేం ద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహక రించాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మ ధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అను మతి ఇస్తారని తెలిపారు. త మ వెంట ఓటర్ ఐడి కార్డుల ను, గుర్తింపు కార్డులను తెచ్చు కోవాలని సూచించారు. వా ట్సాప్ లో సోషల్ మీడియాలో ఇతరులకు రెచ్చగొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వా రిపై పోలీసు నిఘా ఏర్పాటు చే యడం జరిగిందని తెలిపారు. ప్రచారాలు ముగిసిన సందర్భంలో బయట వ్యక్తులు గ్రామాల లో ఉండరాదు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, గొడవలకు, అ ల్లర్లకు పాల్పడ కూడదని, ఎన్నికలు పూర్తయిన తర్వాతవి జయోత్సవ ర్యాలీలు నిర్వ హించరాదని, అధికారుల అ నుమతితో నిర్ధారించిన రోజు లలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలని అన్నారు. విజయోత్సవ ర్యాలీలలో టపాకాయలు పేల్చరాదని,సున్ని తమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల పట్ల ధైర్యం నమ్మ కం పెంపొందించేందుకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలతో విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వా రా పోలీసు సహాయాన్ని సంప్ర దించవచ్చని, డబ్బు, మద్యం, బహుమతులు లాంటివి పంచే క్రమంలో పోలీసులకు సమా చారం అందించాలని, పోలీసు లు వారిపై కఠిన చర్యలు తీసు కుంటారని తెలిపారు.

## ఇచ్చోడ సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఇచ్చోడ, డిసెంబర్ 13, (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చోడ మేజర్ గ్రా మ పంచాయతీకి ఎన్నికైన నూ తన సర్పంచ్, ఉప సర్పంచ్ ల ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇ చ్చోడ మేజర్ గ్రామ పంచాయ తీ నూతన సర్పంచ్ గా విజ యం సాధించిన ఆదివాసి ము ద్దు బిడ్డ కోడప జలై జాకు, ఉ ప సర్పంచ్ గా రెండో సారి ఎ న్నికైన లోక శిరీష్ రెడ్డి, ఇచ్చో డ కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు కళ్లెం నారాయణ రెడ్డి ని బోథ్ నియోజకవర్గం మైనార్టీ చైర్మన్ ఎండి ముస్తఫా ఫాదర్ షేక్ అహ్మద్ వారి ఇంట్లో శాలు వాతో సన్మానించారు. ఇట్టి కా ర్యక్రమంలో ముఫ్తీ అబ్దుల్ క రీం మజీద్ సదర్ షేక్ మీనాజ్ గారు సీనియర్ నాయకులు షేక్ మహబూబ్ ఇచ్చోడ మం డల మైనార్టీ చైర్మన్ షేక్ రషీ ద్, షేక్ సాధిక్,షఫీ అహ్మద్ వాజిద్, వినాయక్, షేక్ బాబా, నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.




## ఓట్లు వేయలేదని బాధితున్ని ఫోన్ ద్వారా బూతులు తిట్టిన వ్యక్తిపై కేసు నమోదు, అరెస్టు, రిమాండ్

**ఫోన్ ద్వారా ఇరువు వర్గాల మ ధ్య చిచ్చుపెట్టేలా మాట్లాడిన నిందితుడు**

**ఇంద్రవెల్లి మండలంలో ఘట న, పోలీస్ స్టేషన్లో కేసు నమో దు**

**ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ సాయన్న**

**ఇంద్ర వెల్లి, డిసెంబర్ 13,( ప్రజా జ్యోతి):** మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరిగిన తర్వాత ఓడి పోయిన అభ్యర్థి తనకు ఓటు వేయలేదని బాధితుడు అయి నటువంటి దీపక్ సింగ్ షకావ త్ అనే వ్యక్తికి ఫోన్ చేసి మీరు నాకు ఓట్లు వేయలేదు అని అ సభ్యకర పదజాలంతో బూతు లు తిట్టినందుకుగాను ఫిర్యా దుదారుడు శని వారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అత నిపై కేసు నమోదు చేసి,అరెస్ట్ చేయడం జరిగిందని ఇంద్రవెల్లి ఎస్సై ఈ సాయన్న తెలిపారు. ఫోన్ ద్వారా ఇరు వర్గాలను రెచ్చగొట్టేలా ప్రవర్తించినందుకు గాను ఇతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపా రు. అరెస్టు చేసిన నిందితుడిని ఈరోజు రిమాండ్ చేసి 14 రో జుల జ్యూడిషియల్ కస్టడికి పంపించడం జరిగింది అని తెలిపారు. రెచ్చగొట్టేలా ప్రవర్తిం చిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడి యాలో, వాట్సాప్ లో స్టేటస్ గా పెట్టుకుని ఇరు వర్గాలను రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారి పై చర్యలు తప్పవని హెచ్చరిం చారు.

## ప్రశాంతంగా నవోదయ పరీక్ష

**నిర్మల్, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలో శనివారం జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలియజేశారు. ఉదయం 11:30 నుండి పగలు 1:30 వరకు జరిగిన ఈ పరీక్షకు జిల్లాలో 1552 మంది విద్యార్థులకు గాను 1278 మంది విద్యార్థులు హాజరుకాగా 274 మంది విద్యార్థులు గైరాజరయ్యారని , హాజరు శాతం 82.3 శాతంగా కలదని వెల్లడించారు. నిర్మల్ పట్టణంలో సెయింట్ థామస్ ,వాసవి, విజయ హై స్కూల్ పాఠశాలల్లో, బైంసా పట్టణంలో ఆల్ ఫోర్స్, వేదం, వాసవి పాఠశాలల్లో ఈ పరీక్ష జరిగినట్లు పేర్కొన్నారు. పరీక్ష పకడ్బందీగా, కట్టుదిట్టంగా నిర్వహించినట్లు తెలియజేశారు. పరీక్ష నిర్వహణను కాగజ్ నగర్ నవోదయ విద్యాలయానికి చెందిన అధ్యాపకులు సెంటర్ లేవల్ అబ్జర్వర్ లు గా వ్యవహరించరని తెలిపారు .నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించినట్లు వెల్లడించారు. జిల్లాలోని నవోదయ పరీక్ష కేంద్రాలను జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయక కమిషనర్ ముదారపు పరమేశ్వర్ సందర్శించినట్లు తెలిపారు.